మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



## ప్రజాస్వామ్య వ్యవస్థ పైన
# బిఆర్ఎస్‌కు గౌరవం లేదు



### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్య వ్యవస్థ పైన బిఆర్ఎస్‌కు గౌరవం లేదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మీడియా తో మాట్లాడుతూ ఈ సమావేశంలో బిఆర్ఎస్ జెడ్పీటీసీలు పాల్గొనాలని భావించినా, హైదరాబాద్ నుంచి వారికి వచ్చిన ఆదేశాల మేరకు వారు సమావేశానికి హాజరు కాలేదని ఆయన ఆరోపించారు. గత ఐదు సంవత్సరాల పాటుగా కలిసి ఈ జిల్లా పరిషత్ వేదికను పంచుకొని, ఎంతో ఆత్మీయంగా చివరి సమావేశాలు నిర్వహించుకుని ఘనంగా వీడ్కోలు చెప్పుకొనే అవకాశాన్ని బిఆర్ఎస్ జెడ్పీటీసీ జారవిడుచుకోవడం దురదృష్టకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టే సమయంలో సైతం పార్లమెంటు సమావేశాల్లో బిఆర్ఎస్ నాయకుడు హాజరు కాలేదని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రతిపక్ష హెూదా ఇస్తే దానిని సైతం బిఆర్ఎస్ నాయకుడు విస్మరించారని, ప్రతిపక్ష నేత కుర్చీ ఖాళీగా అసెంబ్లీ హాల్లో దర్శనం ఇస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ప్రజాస్వామ్య వ్యవస్థ మీద బిఆర్ఎస్‌కు గౌరవం లేదని గ్రహించిన ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వలేదని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం లో ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీని క్షుణ్ణంగా గమనిస్తున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థ పైన బిఆర్ఎస్ ప్రవర్తన చూసి ఈరడించుకుంటున్నారని, రానున్న జెడ్పీటీసీ ఎన్నికల్లో తప్పకుండా బిఆర్ఎస్ పార్టీ కి సరైన గుణపాఠం ప్రజలు చెప్పుతారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి తో మాట్లాడి జిల్లా పరిషత్ లకు ప్రభుత్వ సహాయం ఉండేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు కేటాయించే ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే జిల్లా పరిషత్ సమావేశాల నుంచి జెడ్పీటీసీ,ఎంపిపి, ఎంపిటిసిలకు నిధులు కేటాయించే విధంగా ముఖ్యమంత్రి, మంత్రులతో మాట్లాడి అభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని, త్వరలో కొత్తగా ఎన్నికైయ్యే జెడ్పీటీసీలు, చైర్మన్ ద్వారా ఖచ్చితంగా నిర్ణయాత్మకమైన ప్రజాస్వామ్య పద్ధతిలో సమావేశాలు జరుగుతాయి అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ చట్టంద్వారా ప్రజలకు ఎంపి మొదలు గ్రామ స్థాయిలో వార్డు మెంబర్ వరకు ప్రజాప్రతినిధులు జవాబుదారిగా ఉండాలి అనే ఉద్దేశంతో గ్రామాల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి నింపాలని ఆనాడే ఆయన కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. సుహృద్భావ వాతావరణంతో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్యాన్ని బ్రతికించుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో పంచాయతీ రాజ్ చట్టాన్ని మరింత పటిష్టం చేస్తాం అని ఆయన

మిగతా 2లో

## తెలంగాణ హక్కులపై
# విషం నూరిపోస్తున్న చంద్రబాబు

### - హైదారాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేసేందుకు కుట్ర
### - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి




**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ హక్కులపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు విషం నూరిపోస్తున్నాడని, అందుకే నీటి పారుదల కార్యదర్శిగా తెలంగాణ వ్యతిరేక శక్తి అదిత్యాదాస్ ను రేవంత్ రెడ్డి నియమించారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గ ఎన్నికల ఫలితాల సమీక్షా సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు గట్టు యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, ఎం.ఎల్.సి నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ హైదారాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బి.జే.పి వైఫల్యాలు ఎప్పటికపుడు వెలుగులోకి తెస్తూ ప్రజల మద్దతు కూడగట్టాలని ఆయన అన్నారు. ఫలితాలతో నిరాశ చెందకుండా రెట్టింపు ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిపై కె.సి.ఆర్, నిరంజన్ రెడ్డి శ్రద్ధ పెట్టడం వల్ల పార్టీ కొంత ఇబ్బంది పడ్డ మాట వాస్తవం అని, నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన నిరంజన్ రెడ్డి మరోసారి ఎం.ఎల్. ఎ కావలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీనీ సంస్థాగతంగా బలోపేతం చేస్తామని అన్నారు. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ఓటమితో నేను నిరాశ

మిగతా 2లో

## అధికారుల పనితీరు మార్చుకొని
# ప్రజలకు సేవలు అందించాలి

### - జెడ్పిచైర్ పర్సన్ సరిత
### - సమావేశానికి వాకౌట్ చేసి వెళ్లిపోయాయిన వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నజ్మానిస బేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి జెడ్పి చైర్ పర్సన్, సరిత హాజరైనారు. ప్రతిమూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై సరితమ్మ అధికారులతో అరా తీశారు. వివిధ శాఖల అధికారులకు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయని విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల నుంచి నిత్యం తమ దృష్టికి వస్తున్నారని సరితమ్మ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సమావేశాలలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉందని అధికారులు

మిగతా 2లో

# పల్లె చెరువులో అక్రమంగా మట్టి తరలింపు

### - ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల పల్లె చెరువులో గత రెండు రోజులుగా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు, మత్సకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమీప పొలాల్లో మట్టిని వేసుకుంటామని చెప్పి వారు రాయపల్లి రోడ్డులో గల బావులను పూడ్చేందుకు ఈ మట్టిని తరలిస్తున్నట్లు గ్రామానికి చెందిన కొందరు వాపోయారు. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈ శివుడుని సంప్రదించగా ఫోన్లో అందుబాటులోకి రాలేదు. దీంతో స్థానిక తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డిని వివరణ కోరగా ఈ విషయమై ముదిరెడ్డి పల్లి గ్రామస్తుల నుంచి తనకు కూడా ఫోన్లు వచ్చాయని, సంబంధిత ఏఈ తో మాట్లాడాలని ఒక ఫీటు లోతు మాత్రమే తీసుకుని పొలాల్లో వేసుకోవాలని చెప్పినట్లు తెలిపారు. ఎక్కువ లోతు తీయకూడదని, బావులు, గుంతలు పూడ్చేందుకు చెరువులోని మట్టిని తీయరాదు అని, అనుమతులు లేకుండా ఎవరైనా మట్టిని తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# తెలంగాణ హక్కులపై విషం నూరిపోస్తున్న చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)



చెందలేదని, కె.సి.ఆర్ ఆశీస్సులతో లక్షలాది మంది బి.ఆర్.ఎస్ కార్యకర్తల బలంతో ప్రజలకోసం పోరాటం చేస్తానని అన్నారు. ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా రాజకీయ పార్టీలు బలపడి ప్రజల మన్ననలు పొంది ఓటింగ్ శాతం పెంచుకోవాలని అన్నారు. ఓటమితో ఇంట్లో కూర్చోకుండా విజయం కోసం సుదీర్ఘ ప్రతిపక్ష పాత్ర పోషించాలని తప్పక విజయం సాధిస్తామని ఆయన అన్నారు. అమరుల త్యాగం గుర్తు చేసుకొని తెలంగాణ ప్రయోజనాలు హక్కులు కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు రాజవరప్రసాద్, ఇబ్రహీం, నాగం తిరుపతి రెడ్డి,అభిలాష్ రావు,జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, బి.లక్ష్మయ్య, పి.రమేష్ గౌడ్, ఎం.పి.పిలు కృష్ణా నాయక్, సేనాపతి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, జడ్పీటీసీలు రఘునాథ్ రెడ్డి, భీమన్న, సామ్య నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, పార్టీ అధ్యక్షులు వనం రాములు, వేణు, రాళ్ళ కృష్ణయ్య, మాణిక్యం, తిరుపతయ్య, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె రవి, ఉంగ్లమ్ అలేఖ్య తిరుమల్, గంధం పరంజ్యోతి, సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘువర్ధన్ రెడ్డి, మాధవ్‌రెడ్డి, నరేష్, మహేశ్వర్ రెడ్డి, సూర్యవంశం గిరి, కార్తీక్, సునీల్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు గౌరవం లేదు

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణాసుధాకర్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, జెడ్పి సిఇఓ రాఘవేందర్ రావు, జెడ్పీటీసీలు ఎంపిపి లు, ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

స్పందించకపోవడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయని,దీంతో గత ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో 10శాతం పెంచి విద్యుత్ అందజేస్తుందని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే ఏశాఖ అధికారులనైన ఉపేక్షించే ప్రసక్తి లేదని, ప్రభుత్వానికి ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. వర్షాకాలం కొనసాగుతున్న సందర్భంలో గ్రామాలలో పారిశుద్ధంపై పంచాయతి సెక్రెటరీలు గ్రామాలలో త్వరితగతిన పూర్తి పారిశుధ్య సౌకర్యాలు కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి, రోగాల పట్ల చైతన్యపర్చులని ఆదేశించారు. ఏది ఎమైన ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న అధికార యంత్రాంగం పనితీరును మార్చుకొని విధులు నిర్వహించాలని జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పద్మ వేంకటేశ్వర రెడ్డి, ఎంపిపి నజ్మానిస బేగం, ఎంపిడిఓ మంజుల, వివిధ శాఖల మండల అధికారులు, పంచాయతి సెక్రెటరీలు తదితరులు ఉన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంను అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ రూరల్ తహశీల్దార్ కార్యాలయం ను జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయం లో రికార్డు లు పరిశీలించారు. ధరణి దరఖాస్తుల పెండింగ్ పై సమీక్షించారు. ధరణి దరఖాస్తులు పరిష్కారం పై సమీక్షించి తహశీల్దార్ కు సూచనలు చేశారు.

# ప్లాంటేషన్ కోసం పిట్టింగ్ (గుంతలు) పనులు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి సంబంధించి జూన్ నెలాఖరులోగా ప్లాంటేషన్ కోసం పిట్టింగ్ (గుంతలు) తీసే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సీ లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ హరితహారంలో భాగంగా జూన్ నెలాఖరుకు ప్లాంటేషన్ కోసం పిట్టింగ్ (గుంతలు) పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జులై నెల చివరి నాటికి ప్లాంటేషన్ పూర్తి కావాలని సూచించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి పరిశీలకులు రానున్న నేపథ్యంలో గుడ్ గవర్నెన్స్ పారామీటర్స్ 7 రిజిస్టర్లు, జాబ్ కార్డు అప్డేషన్, వర్క్ సైట్ బోర్డ్స్ అన్ని సిద్ధం చేసి ఉంచుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఎంపీడీఓలు, ఏపీఓలు భౌతికంగా తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో మండలానికి 150 చొప్పున ఫామ్ పాండ్స్ నిర్మించేందుకు అంచనాలు పూర్తి చేసి, అనుమతులు తీస్కొని వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. ఇక ఫిష్ పాండ్స్ కు సంబంధించి మండలానికి 10 చొప్పున నిర్మించేందుకు అంచనాలు పూర్తి చేసి, అనుమతులు తీస్కొని వెంటనే పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి సగటు వేజ్ రేట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ఇంటింటి యాప్ సర్వే ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వేగంగా పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగేంద్ర, జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తి, ఎంపీడీఓలు, ఏపీఓ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు రెండు నెలలుగా బిల్లులు రావడం లేదు

## - విజయ డెయిరీ జిల్లా చైర్మన్ రాజ్ కుమార్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** విజయ డెయిరీ పాల రైతులకు రెండు నెలలుగా బిల్లులు రావడం లేదు అని విజయ డెయిరీ జిల్లా చైర్మన్ రాజ్ కుమార్ పాడి రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పాడి పశువుల పోషణ కోసం, పశుగ్రాసం, ధాన కోసం ఖర్చు పెరుగుతుంది అని అన్నారు.ఇలా రెండు నెలలుగా బిల్లులు ఆగిపోవడంతో పాడి రైతులకు మరింత భారం పడుతుంది అని వాపోయారు.గతంలో పదిహేను రోజులలో రైతుల ఖాతాలో జమ అయ్యేవని గత మార్చి నెల బిల్లులు నిలిచిపోయాయి అని అన్నారు.బిల్లులు జమ కాకపోతే పాల ఉత్పత్తులు, సరఫరా పై తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది అని అన్నారు.ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే పాలు నిలిచిపోయే అవకాశం ఉంది అని తెలిపారు.

# క్రీడలకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లో క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జులై 3-6 వరకు జిల్లా ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న “యూనిక్స్ సన్ రైస్ 10 వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాట్మాన్టన్ చాంపియన్ షిప్ 2024” కరపత్రాన్ని శుక్రవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాను క్రీడల్లో ఉన్నత స్థానంలో నిలపాలని, అన్నివిధాలా క్రీడలకు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు . మన జిల్లాలో జరిగే టోర్నమెంట్ లో క్రీడాకారులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎస్ శ్యాం సుందర్, రవి కుమార్, ఎల్ రాజశేఖర్ , ఎల్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రక్త దాన శిబిరం ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రపంచ రక్త దాత్తల దినోత్సవం - 2004 ను పురస్కరించుంని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సౌజన్యం తో పాత పాలమూరు వార్డ్ నంబర్ 23, కమ్యూనిటీ హాల్ లో స్వచ్ఛంధంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి శుక్రవారం రక్త దాన శిబిరం ను ప్రారంభించారు. యువతకు స్వచ్ఛంద రక్తదానం పై అవగాహన కల్పిస్తు యువత సృచ్ఛందంగా రక్తదానంకు ముందుకు రావాలని కోరారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన రక్త దాతలను కలెక్టర్ అభినందించారు.యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ ఆద్వర్యం లో యువత పెద్ద ఎత్తున రక్త దాన శిబిరం పాల్గొని రక్త దానం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కృష్ణ,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జీవన్, ప్రోగ్రాం ఆఫీసర్ డా:భాస్కర్ నాయక్, డీఎల్ఓ డా? జరీనా, పాథా లాజి డిపార్ట్మెంట్ హెడ్ నావల్ కిషోర్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీచర్స్, లెక్చరర్స్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మైనారిటీస్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో టీచర్స్, లెక్చరర్స్ కొరకు మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరతునట్లు జిల్లా మైనారిటిస్ సంక్షేమ శాఖ అధికారి యం.ప్రసాదరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల గురుకుల పాఠశాల యందు పిజిటి ఇంగ్లీష్, టిజిటి సైన్స్ పోస్టులకు మరియు అలంపూర్ మండలం ఉండవెల్లి నందు తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాల టిజిటి గణితం, మరియు కళాశాల యందు జూనియర్ లెక్చరర్ ఎకనామిక్స్, ఆర్ట్ %ఽ% క్రాఫ్ట్ పోస్టులకు దరఖాస్తులనుకోరుతున్నట్లు తెలిపారు. ఆసక్తి గల గల మహిళ అభ్యర్థులు ఈ నెల 22 తేది లోగా దరఖాస్తులను జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ గద్వాల్ నందు సమర్పించగలరని, మరిన్ని వివరాలకు సెల్ నెంబర్: 8099059007 సంప్రదించగలరని ఆయన తెలియజేశారు.

## ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గెలుపొంది తొలిసారిగా వనపర్తి జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు రావడంతో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని కౌన్సిలర్ కంచరవి, నాయకులు రహీం, రంగం రాములు, రంగం రవి, తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని 1వ వార్డు నడిమిగేరికి చెందిన ఉందే కోటి డబుల్ రాములు శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయాన్ని చుక్క రాజు, ఆర్‌బి రవి సాగర్, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దహన సంస్కారాల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ ,వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, లక్ష్మీ రవి యాదవ్, రంజిత్ కుమార్, మోహన్ రాజ్, దేవన్న నాయుడు, నాగరాజు, పెంటన్న, డబుల్ శీనులు ఉందే కోటి డబుల్ రాములు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## గృహజ్యోతి పథకం పేద ప్రజలకు వరం

### - మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు పల్లె సురేష్



**కృష్ణ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి పథకం 200 యునిట్లు ఉచిత విద్యుత్ నిరుపేద ప్రజలకు వరం అని మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు పల్లె సురేష్ అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో అర్హులైన కుటుంబాలకు విద్యుత్ జీరో బిల్లులు జారి కొనసాగుతుందన్నారు. శుక్రవారం ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలలో ఈ పథకం కీలకమైనదని ,200 యూనిట్ల లోపు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేసే ఈ పథకం ప్రారంభం కావడంతో హర్షం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వ హయాంలో అత్యధిక విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డివిరిచారని మండిపడ్డారు. కరెంటు లేకుంటే మనుగడే లేని రోజులివి. కానీ, బిల్లుల మోత పేదలకు భారమే అన్నారు. పార్లమెంటు ఎన్నికల్ల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గృహజ్యోతిపథకం అమలు కాలేదన్నారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీల మేరకు గృహ జ్యోతి పథకం ప్రారంభించి పేద మధ్యతరగతి కుటుంబాలలో వెలుగులు నింపిందన్నారు. కావున మండలంలోని అర్హత ఉన్న కుటుంబాలకు విద్యుత్ జీరో బీల్లులు జారీ చేయకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జీరో బీల్లుకు సంబంధించిన దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## వీధి కుక్కల దాడిలో మూడు మేకలు మృతి

**లింగాల,మేజర్ న్యూస్ :** వీధి కుక్కలు దాడి చేయడంతో మూడు మేకలు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కోమటికుంట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడు చంద్రకంటి శీను తెలిపిన వివరాల ప్రకారం రోజువారీలా గురువారం సాయంత్రం తన వ్యవసాయ పొలంలో పాకలో మేకలను కట్టి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం వెళ్లి చూసేసరికి వీధి కుక్కలు దాడి చేయగా మూడు మేకలు మృతి చెందినట్లు తెలిపారు. గ్రామంలో కుక్కలు అధికంగా ఉన్నాయని అధికారులు స్పందించి కుక్కల బేడదను అరికట్టాలని గ్రామస్థులు కోరారు.

## కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న అంబియన్స్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి

### - జీవో నంబర్ 60ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి

### - తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని జిజిహెచ్,ఎంసిహెచ్ విభాగాల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ ,సూపర్వైజర్ కార్మికులకు రావలసిన మూడు నెలల పెండింగ్ వేతనాల చెల్లింపుల్లో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్న అంబియన్స్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిజిహెచ్ఎంసిహెచ్‌లో పారిశుధ్య, భద్రత,పేషంట్ కేర్, సూపర్వైజర్ విభాగాల కార్మికులు ఉదయం 7 గంటల నుండి మెరుపు సమ్మెకు దిగి గంటల తరబడి ఆసుపత్రి ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఆసుపత్రి వైద్యశాఖ అధికారులకు ఆందోళన కారులకు తీవ్రమైన వాగ్వాదం జరిగి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి )రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య భద్రత, సూపర్వైజర్ కార్మికుల సంక్షేమం కోసం ముందు చూపుతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతినెల వేతన బడ్జెట్ ను విడుదల చేస్తున్న క్షేత్రస్థాయిలో కార్మికులకు మాత్రం వేతనాల వెతలు తీరడం లేదని వాపోయారు. వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అంబియన్స్ ఏజెన్సీ అవినీతి అక్రమాలపై గత కొన్ని నెలలుగా విచారణ జరుగుతుందని ఈ విచారణకు ఆసుపత్రి కార్మికులు పూర్తిస్థాయిలో వివరాలు అందజేస్తూ సహకరిస్తున్నారని కానీవిచారణ పేరుతో మూడు నెలలుగా కార్మికులకు రావాల్సిన వేతనాలను పెండింగ్ పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ఆసుపత్రి కార్మికులు నెలవారి ఈఎంఐలు, ఇంటి అద్దెలు, పొదుపు సంఘాల చెల్లింపులు, పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేక ఆత్మగౌరవం చంపుకొని బాధను అనుభవిస్తున్నారని అన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే యూనియన్ కార్మికులను కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. అయినా వేతనాలు చెల్లించకుండా వారం వారం అంటూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మికులకు అన్నం పెట్టే ఆసుపత్రి ప్రతిష్ట దెబ్బ తినకూడదని రోగులు ప్రజలు ఇబ్బందులు పడకూడదని ఎంతో సహనంతో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. వీధిలేని పరిస్థితిలోనే మెరుపు సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని ఈ సమ్మెకు అధికారులు కాంట్రాక్టర్లదే బాధ్యత అని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆందోళన కొనసాగుతున్న తరుణంలోని కాంట్రాక్టర్ ఒక నెల వేతనం వేయడం కోసం మెరుపు. ఈ ఆందోళన దగ్గరికి చేరుకున్న ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగారావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ చైతన్య గౌడ్, ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ ప్రభాకర్‌లు కార్మికులకు నచ్చజెప్పే ప్రయత్నంలో అధికారులకు కార్మికులకు తీవ్రమైన వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు ఐదు రోజుల్లో పెండింగ్ వేతనాలు మొత్తం చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజ్, అఖిల పక్ష ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, ఆసుపత్రి ఏఐటీయూసీ యూనియన్ నేతలు కార్మికులు నరసింహ, గంధం శ్రీను, దర్గా స్వామి, కుమార్, నరేందర్, మహేష్, కృష్ణ, ఆనంద్, ఉదయ్, జలాల్, శ్రీకాంత్, మణికంఠ, భరత్, ప్రశాంత్, సాయిబాబా, షాబాజ్, మోహన్ బాబు, శ్యాం, ముజాహిద్, అనిల్, కళావతి, ఉషా, కవిత, రాణి, లక్ష్మి, పార్వతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

### - టీఎంసిడబ్ల్యూయు (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి సురేష్



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు బకాయిలు (పెండింగ్లో) ఉన్న నాలుగు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్,(ఏఐటీయుసి) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం రేవల్లి సి హెచ్ సి కార్మికులతో కలిసి ఆయన ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందేశ్ కి జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వెంకటయ్య సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ రేవల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వెంకటయ్య సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ ఆరు నెలల బిల్లులకు సంబంధించిన ప్రభుత్వ చెక్కులు తీసుకొని కేవలం రెండు నెలలు మాత్రమే వేతనాలు చెల్లించారని, ఇప్పటికీ కార్మికులకు నాలుగు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, ఎన్ని పర్యాయాలు అడిగిన వేతనాల చెల్లింపులు తీవ్రమైన అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించకుండా పిఎఫ్ ఈఎస్ఐ లో భారీ అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. వెంకటయ్య సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అనేకసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడా చేయడం జరిగిందని అన్నారు. కార్మికులకు రావాల్సిన నాలుగు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ వెంట ఆసుపత్రి కార్మికులు సిద్దు, నిరంజనమ్మ, వెంకటమ్మ, ఆషాభీ, జహీరా బేగం, నారాయణమ్మ, లక్ష్మి దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** స్వీపర్ల సమస్యలు పరిష్కారం చేయాలని శుక్రవారం ఏఐటీయూసీ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ లు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు అతి తక్కువ వేతనాలు అమలు చేస్తున్నారని, 2016 అక్టోబర్ 17న తీసుకొచ్చిన జీవో నెంబర్ 180 ప్రకారం తేదీ 25 .11. 1993 నాటికి ముందు అనుమతి పత్రాలు ఉన్న స్వీపర్లకు నెలకు రూ.5200 తర్వాత వారికి నెలకు 1623 గా విభజించి జీతాలు ఇస్తున్నారని ,ఇది సుప్రీంకోర్టు తీర్పుకు (సమాన పనికి సమాన వేతనం) చాలా విరుద్ధమని ప్రకటించారని, చాలీచాలని వేతనాలతో స్వీపర్లు అత్యంత దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పార్ట్ టైం నిబంధనలో తొలగించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్ని పాఠశాలల్లో స్వీపర్ల నియామకం చేపట్టాలని, చనిపోయిన స్వీపర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, 60 సంవత్సరాలు నిండిన స్వీపర్లకు 15 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే ఏఐటీయూసీగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘం తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా పాషా, రషీద్,కోశాధికారి ఖయుమ్, నాయకులు గోపాల్ గౌడ్, వెంకటేష్, బాల పీరు, రామచంద్రయ్య, శోభారాణి, మన్నెమ్మ, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## గోవధ నిషేధించి గోవులను రక్షించాలని ఆర్డీవోకు వినతి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** బక్రీద్ పండగ సందర్భంగా అక్రమ గోవుల తరలింపు అరికట్టి, గోవదను నిషేధించి గోవులను రక్షించాలని కోరుతూ శుక్రవారం పట్టణ గోరక్ష దళ్ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు ఆర్డీవో కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం గో రక్ష దళ్ సంఘం నాయకులు అనిల్ రెడ్డి మాట్లాడుతూ గోవధ నిషేధం హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని గోవులను హిందువులు దేవతగా పూజిస్తారని అట్టి గోవులను వధించడం చట్ట వ్యతిరేకమని అన్నారు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ అక్రమంగా గోవులను తరలిస్తున్నారని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరినట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని సన్మానించిన బీఆర్ఎస్ కౌన్సిలర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీఎన్నికల్లో ఘన విజయం సాధించిన నవీన్ కుమార్ రెడ్డి, సతీమణి లక్ష్మి దంపతులను వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖరరెడ్డిల సాంధ్యంలో కౌన్సిలర్ఉంగ్లం అలేఖ్యతిరుమల్దంపతులుశాలువాతో సన్మానించారు.

## పదోన్నతి పై వచ్చిన ఉపాధ్యాయులు




**అమ్రాబాద్ మేజర్ న్యూస్:** పదోన్నతి పై అమ్రాబాద్ మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ మరియు ఉర్దూ మీడియంకు పదోన్నతి పై విచ్చేసిన రాజస్వ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు. ఏ. హనుమంత్ రెడ్డి ను. మర్యాదపూర్వకంగా ,కలిసి సన్మానం చేస్తున్న గిరిజన సంఘ నాయకులు. ఎం.మోతిలాల్, సోదర ఉపాధ్యాయులు శ్రీరామ్ నాయక్. పూల్య నాయక్. తుకారం. నిరంజన్, ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులను సస్పెండ్ చేయాలి



**మరికల్ మేజర్న్యూస్:** మండల కేంద్రంలో బిజెపి కార్యకర్త అయినటువంటి మున్నూరు శేఖర్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో వేసి లాకప్ డెత్ చేస్తామని భయం బ్రాంతులకు గురిచేసిన అధికారులను సస్పెండ్ చేసి వారిని శిక్షించాలని మరికల్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ప్రెస్ మీట్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో నంది ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావ్ నామాజీ. బిజెపి రాష్ట్ర కార్యదర్శి బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ శేఖర్ రెడ్డి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి నర్సింగ్ గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్. భాజపా యువ నాయకుల పోలెమోనీ రమేష్, రాజేష్ యాదవ్, ఆనంద్, చెన్నయ్య, నిఖిల్, రమేష్, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తం దానం చేయడం ఒక నిండు ప్రాణాన్ని కాపాడినట్టే

### -రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్ అందజేసిన కలెక్టర్






**నాగర్‌కర్నూల్ ఎద్యుకేషన్ మేజర్ న్యూస్:** రక్తం దానం చేయడం అంటే ఒక నిండు ప్రాణాన్ని కాపాడినట్లే అని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని గురువారం నాగర్కర్నూల్ మెడికల్ డ్రగిస్ట్ అండ్ కెమిస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ఉదయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం రెగ్యులర్ గా చేయడం వల్ల రక్తపోటు మరియు గుండెపోటు తక్కువ రావడానికి అవకాశం ఉంటుందని, రక్తం అనేక సందర్భాలలో ప్రమాదాలకు గురైన వ్యక్తులకు సహాయపడే ఒక ముఖ్యమైన చర్య అని అన్నారు. యువత రక్తం దానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా రక్తదానంలో పాల్గొని రక్తం దానం చేసిన 50 మంది నాగర్ కర్నూల్ డ్రగిస్ట్ అండ్ కెమిస్ట్ లను అభినందించి వారికి సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఇలాంటి రక్తదాన శిబిరాలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించి రక్త నిల్వలను పెంచాలని డిఎంహెచ్వో సుధాకర్ లాల్ ను మరియు రెడ్ క్రాస్ సొసైటీ రమేష్ రెడ్డిని ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రతి వార్డు తిరుగుతూ స్టాఫ్ ను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, ప్రతిరోజు శుభ్రతపై పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో సుధాకర్ లాల్, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్, సూపరిండెంట్ రఘు బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్, డిఐ విశ్వంత్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ డిస్టిక్ సెక్రటరీ రమేష్ రెడ్డి,మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయిబాబు, సెక్రటరీ సురేష్ బాబు, ట్రెజరర్ నాగరాజు, టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు, మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞానం, విజ్ఞానం, వికాసం, విజయం ఒక్క విద్యతో మాత్రమే సాధ్యం

### - సేవాలాల్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ .పండరీనాథ్



**నవాబ్‌పేట మేజర్న్యూస్:** తెలంగాణలో 2024-2025 సంవత్సరం పాఠశాలలు ప్రారంభం అయిన విషయం తెలిసిందే దానికి అనుగుణంగా ప్రజలు కూడా తమ పిల్లలను పాఠశాలలో చేర్పించి పిల్లల భావితరాలకు బాటలు వేసే విధంగా ప్రోత్సహించాలని,అదే విధంగా ప్రభుత్వం చేపట్టిన ఈ బడి బాట కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని వంద శాతం విద్య గ్రామంలో అమలు అయ్యే విధంగా కృషి చేయాలని సేవాలాల్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ కేతవాత్ పండరీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా పేర్కొన్న విధంగా విద్యను నేర్చుకోవడం ద్వారా జ్ఞానం, విజ్ఞానం పొంది దానితోపాటు వికాసం చెంది, విజయం దారి తీస్తుంది అని అన్నారు.విద్యను నేర్చుకోవడం ద్వారా ఒక మనిషి పరిపూర్ణంగా అభివృద్ధి చెంది అనేక రంగాల్లో రాణించవచ్చు కొనియాడారు.వైద్య రంగాల్లో,వ్యవసాయ రంగాల్లో,విద్యారంగంలో,రాజకీయరంగంలో,పారిశ్రామిక రంగాల్లో ఇలా ప్రతి రంగాల్లో రాణించాలంటే విద్య తప్పనిసరి అయింది అని విద్య తో మాత్రమే జ్ఞానం, విజ్ఞానం, వికాసం, విజయం సాధ్యం అని చెప్పారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యపై సర్క్యులర్ జారీ చేయాలి

### - టియుడబ్ల్యూజే - హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు

### - డిఇఓకు వినతిపత్రం అందించిన యూనియన్ నాయకులు



**నాగర్‌కర్నూల్ ఎద్యుకేషన్ మేజర్న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలను ఉచిత విద్యను అందించడానికి సర్కులర్ జారీ చేయాలని టియుడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు కానాపురం ప్రదీప్ ఐజేయు జాతీయ నాయకుడు జెమినీ సురేష్ ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ ఆధ్వర్యంలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు. ఫోటో %డ% వీడియో, డెస్క్ జర్నలిస్టుల పిల్లలకు గతంలో మదిరిగ ఈ ఏడాది కూడా సర్క్యులర్ను జారీ చేయాలని కోరడం జరిగిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా విద్యను అందించాలని కోరుతున్నట్టుగా వారు తెలిపారు గత కొన్ని ఏళ్లుగా నాగర్ కర్నూల్ జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తున్న విధంగా.అదే విధానాన్ని కొనసాగిస్తూ ఒక్కోజర్నలిస్టు కుటుంబంలోని ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే విధంగా జిల్లా లోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. గతంలో ఇచ్చిన మాదిరిగా ఈ విద్యాసంవత్సరానికి కూడా ఒక సర్క్యులర్ ను జిల్లా లోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి జారీ చేయాలని కోరగా ఇందుకు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు సానుకూలంగా స్పందిస్తూ సర్కులర్ జారీకి సానుకూలంగా స్పందిస్తూ ఒకటి రెండు రోజుల్లో అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేష్ గౌడ్, 6 టీవీ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ లు ఉమా శంకర్, అహ్మదుల్లా ఖాన్, ఆవుల భాస్కర్ బాబు సాగర్, ఫోటో జర్నలిస్టు సంఘం జిల్లా నాయకులు కపిల వై రాజు, జర్నలిస్టులు సత్యం, బాలస్వామి, ఎమ్మార్ కే న్యూస్ రామకృష్ణ, మహమ్మద్ సాదిక్, ఏటిగడ్డ వెంకటేష్, ఆనంద్, 19%జ% శేఖర్,బిగ్ టివి ప్రకాష్ ఫోటో జర్నలిస్ట్ వీరేందర్ గౌడ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## గామా ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ



**లింగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోనిపద్మనపల్లి గ్రామంలోని నిరుపేదలకు శుక్రవారం గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు గ్రామస్థులతో కలిసి నిత్య వసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ 12 మంది నిరుపే దలను గుర్తించి వారికి ఉచితంగా గోధుమపిండి, మంచినూనే, సెనగ పప్పు, సబ్బులు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసినట్లు తెలిపారు. సరుకులు మూడునెలల వరకు పంపిణీ చేస్తామన్నారు. తర్వాత మళ్ళీ సభ్యులూ రెనువల్ చేసుకుంటే మళ్ళీ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఇంట్లో ఒకరికి సరుకులు, ఒకరికి జీవన భృతి కింద ఒక వెయ్యి రూపాయలు అందజేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ప్రతి ఒక్కరు గామా సంస్థ లో సభ్యత్వము తీసుకోవచ్చునని సూచించారు. సభ్యత్వం తీసుకున్న వారికి సంస్థ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని కాబట్టి మండలంలోని గ్రామాలలోని నిరుపేదలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిత్రసేనారెడ్డి, రాజు నాయక్, శంకర్, బతికే మహేష్, గామా ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్లు బొజ్య నాయక్, గుడి శ్రీనివాస్,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## బడిబాటలో భాగంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం



**పెంట్లవెల్లి, మేజర్‌న్యూస్:** పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జటప్రోలు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడిబాటలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో చదివే పిల్లలు ఐదు సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఒకటో తరగతిలో చేరెందుకు వచ్చిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. అదేవిధంగా పిల్లలకు ఆట వస్తువులు మరియు పలకలు ఇచ్చి ఉయ్యాలలో ఊపి పిల్లలను సంతోషపరిచారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జి వసంత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య మా పాఠశాలలో అందరూ మంచిగా చదివి గురుకులాలలో సీటు సంపాదించుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.వసంత ఉపాధ్యాయులు జయమ్మ , శిరీష ,క్రాంతి కుమార్ మరియు అంగన్వాడి టీచర్లు చెన్నమ్మ, గోవిందమ్మ, వెంకటమ్మ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ఇంటింటి సర్వే



**కృష్ణ మేజర్‌న్యూస్:** మిషన్‌భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు ప్రతి గ్రామంలో ఇంటింటికి అందుతుందా లోపాలు, నల్లా కల్లెక్షన్లు, సమస్యల, అంశాలపై ఇంటింటి సర్వే ప్రభుత్వం చేపట్టింది. శుక్రవారం మండలంలోని కున్సి గ్రామంలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే అధికారులు నిర్వహించారు. ఎన్ని రోజులకు ఒకసారి నల్లా నీళ్ళు వస్తున్నది.. ఎన్ని నీళ్లు వస్తున్నాయి ? తదితర సమాచారాన్ని సేకరిస్తూ లబ్ధిదారుని పేరు చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయడంతో పాటు ఇంటి ఫోటో, నల్లా ఫోటోలను సైతం యాప్ ద్వారా వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓచంద్రశేఖర్, లక్ష్మణ్‌రావు,ఉమాపతి, ఫీల్డ్‌అసిస్టెంట్ సుదర్శన్ పాల్గొన్నారు.

## రుద్రారంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం, బడిబాట



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్‌పేట మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ప్రదానోపాధ్యాయురాలు శాంత ఆధ్వర్యంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు .ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి వెంకట్ రెడ్డి వీరేష్ రవి హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. చదువు సంస్కారం నేర్చుకొంటేనే భావి తరాలకు ఆదర్శంగా ఉంటామని బాల్యం నుంచే తమ గొప్ప లక్ష్య సాధనకు ప్రణాళిక ప్రకారం నడవడిక కలిగి ఉండాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ జనార్ధన్ ఉపాధ్యాయ బృందం అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా వర్కింగ్ జర్నలిస్టు కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూలు ఈనెల 14న జారీ చేశామని, ఈనెల 18న గద్వాల జిల్లా ప్రజా పరిషత్ సమావేశపు హాలు పాత ఎంపీడీవో కార్యాలయం లో నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ ఉదయం 9 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు.పూర్తి వివరాలతో కూడిన ఎన్నికల షెడ్యూల్ జెడ్పి కార్యాలయం నోటీసు బోర్డులో అతికించినట్లు ఆయన పేర్కొన్నారు.

## రక్తదానం చేయండి - ప్రాణం నిలపండి : జెడ్పి చైర్ పర్సన్ సరిత






**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని రైతు వేదికలో గద్వాల బ్లడ్ బ్యాంక్ వారి అధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జెడ్పి చైర్ పర్సన్, సరిత హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం.. ప్రాణదానమని, యువత రక్తదానానికి ముందుకు రావాలని ఆమె కోరారు. పలువురు విద్యార్థులు, యువత రక్తదానం చేశారని,రక్తదానం చేయడంతో ఆరోగ్యంగా ఉంటామని. మనం చేసే రక్తదానంతో ఇతరుల ప్రాణాలు నిలబడుతాయని తెలిపారు. విద్యార్థులు రక్తదానంపై అవగాహన పెంచుకొని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం దాదాపు 15,20 సార్ల రక్తదానం చేసిన బ్లడ్ డోనార్స్, యువతను ధరూర్ రవి,రామకృష్ణ, మునీర్,శ్రీనివాసులు మహరాజ్, అభినందిస్తూ శాలువాతో సన్మానించి, ప్రశంస పత్రాలను సరిత చేతులమీదుగా అందజేసినారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి, మధుసూదన్ బాబు,అమరావాయి కృష్ణారెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి, డి.ఆర్, శ్రీధర్, కుర్వ శ్రీనివాసులు,కపట్రల వెంకట్రాములు, జమ్మిచేడు ఆనంద్, ఓబులోనిపల్లి పరుశ, ఈశ్వర్, వెంకటేష్ నాయుడు, లక్ష్మణ, పోస్ట్ వెంకట్రాములు, ఆంజనేయులు,సుధాకర్ రెడ్డి, కర్రెప్ప, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ తేజ శ్రీ,ల్యాబ్ టెక్నిషన్ నరేష్, వెంకటేశ్వర రెడ్డి, బిఅర్ఓ రాకేష్, రాజు, ఖాజా పాష తదితరులు ఉన్నారు.

## ఆశ, అంగన్వాడీ వర్కర్స్‌కు నులి పురుగుల నివారణపై అవగాహన



**మదనాపురం,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్లకు డాక్టర్ భవాని ఆధ్వర్యంలో శుక్రవారం నులి పురుగుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు వేయాలని, ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరముల పిల్లలకు ఆఫ్ మాత్ర పొడి చేసి నీటిలో కలిపి త్రాగించాలని, రెండు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల వయసు గల వారికి ఒక మాత్ర వేయాలని ఆమె తెలిపారు. ఈ మాత్రలను అంగన్వాడి సెంటర్లలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి లు డా. ముజఫర్, డా. రతన్, సూపర్వైజర్ ప్రమీల ,ఫార్మసిస్ట్ మహ్మద్ హాది పిహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలి : రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** స్కెల్ ఆఫ్ ఫైనాన్స్ రుణపరిమితిని పెంచి తక్షణమే రైతులకు కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి. బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వీపనగండ్ల ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఎదుట తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చెప్పట్టడం జరిగింది. రుణమాఫీ ఆలస్యం కారణంగా రైతులు కొత్తగా పంట రుణాలు పొందలేక ప్రైవేట్ వ్యక్తుల వద్ద అపులు చేసి ఇబ్బంది పడాలసిన పరిస్థితి దాపూరించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం తక్షణమే రెండు లక్షల రుణమాఫీని అమలు చేసి రైతులకు ఆర్థిక ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. రుణమాఫీలో భాగంగా ఇటీవల పంట రుణాలను చెల్లించిన వారికీ అన్యాయం జరుగకుండా వారికి కూడ రుణమాఫీ వర్తించేలా చూడాలన్నారు. పంటల సాగులో భాగంగా తీసుకున్నటువంటి బంగారు రుణాలను సైతం మాఫీ చేసి రైతులకు ప్రభుత్వం ఆర్థిక చేయూతనివ్వాలని ఆయన కోరారు.అంతకు ముందు బ్యాంక్ మేనేజర్కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రైతుసంగం మండల నాయకులు సిఎచ్. వెంకటయ్య. వెంకటేశ్వర్లుగౌడ్. రామన్ గౌడ్. వెంకటరెడ్డి. స్వామి. రాజు. వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన జడ్పిటిసి



**శ్రీరాంగపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా శ్రీ రంగాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో పునఃప్రారంభం చేసి విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన శ్రీ రంగాపురం జెడ్పీటీసీ మరియు డీసీసీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ విద్యార్థులతో మాట్లాడి దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏనాడూ లేని విధంగా ప్రతి పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం మన ప్రభుత్వం అని తెలియజేశారు. గత ప్రభుత్వంలో పాత పుస్తకాలను మరుసటి తరగతి వాలకి ఇచ్చేవారు. అలాకాకుండా కొత్త పుస్తకాలను అందరికీ అందేలా చేసిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వమని అన్నారు. పాఠశాలలు తెరిసిన మొదటి రెండు రోజులలోనే పుస్తకాలు దుస్తులు పంపిణీ చేసిన మొదటి ప్రభుత్వం మన ప్రభుత్వం అని తెలియజేశారు. ఏపీఎం శ్రీనివాసులు శ్రీరంగాపూర్ ఎంపీటీసీ ఎల్ల స్వామి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు డి. విజయమ్మ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు వెంకటాపూర్, రామరాజు, మద్దిలేటి, యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్, బహుజన రమేష్, శ్రీరంగాపురం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి రమేష్ , శ్రీరంగాపూర్ పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధరూర్ సందర్శించిన ఉడిపి పేజవర్ పీఠాధిపతి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉడిపి పెజావార్ పీఠాధిపతి శ్రీ విశ్వప్రియ తీర్థ స్వామీజీ చింతరేవుల ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు ఆద్య కేశవాచారి గృహం సందర్శించారు. స్వామీజీకి ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేశారు. అనంతరం కేశవాచారి యోగ క్షేమాలు తెలుసుకొని ఆయనను స్వామీజీ సన్మానించి ఆశీస్సులు అందజేశారు. మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఆద్య కిష్టా చారి మధ్వాచారి, బాబురావు, నాగరాజు శర్మ, చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

## హిందూమతం సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించిన జై భారత్ ప్రతినిధులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఈ నెల19వ తేదిన హైదరాబాద్ లో జరుగనున్న ద్వేషం, అసమానత్వాలకి వ్యతిరేకంగా హిందూమతం సమ్మేళనం, జైభారత్ పబ్లికేషన్స్ ప్రచురించిన 'అందరికీ శ్రీహరే అంతరాత్మ' పుస్తక ఆవిష్కరణకి సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను అచంపేట పట్టణ కేంద్రంలో శుక్రవారం జై భారత్ ప్రతినిధులు వివిధ దేవాలయాల ప్రతినిధులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దశరథి శివ ప్రసాద్ మాట్లాడుతూ సనాతనమని చెప్పే హిందూమతం - వివిధ విశ్వాసాలు, జీవన విధానాల సహజీవనంతో కూడిన ఒక విశాలమైన వ్యవస్థ అన్నారు. వాటిలోని అసమానతలు అంతానికి అందరు సమిష్టిగా కృషి చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ స్రవంతులకు సంబందించిన ప్రముఖులు హాజరు అవుతున్నాట్టు తెలిపారు. జూన్ 19న హైదరాబాదు లో జరిగే సమ్మేళనంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ సమావేశంలో జైభారత్ లక్ష్మేశ్వర్. దున్న,రేణు శివ,శ్రీను రాజు పంబాల, తదితరులు నల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ కు తిర్మలాపూర్ విద్యార్థిని ఎంపిక - హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు



**రాజాపూర్, మేజర్ న్యూస్:** ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులను ఆదుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పథకాన్ని అమలు చేస్తోంది. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏటా స్కాలర్షిప్ అందిస్తోంది. ఈ పథకంలో రాజపూర్ మండలం తిరుమలపూర్ గ్రామ పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న పోలేపల్లి కృష్ణ కుమార్తె పి.అక్షిత అనే విద్యార్థి ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ హర్షం చేశారు. ఈ పథకంలో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 12 వేల చొప్పున స్కాలర్షిప్ వస్తుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందడం పట్ల ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎన్ఎంఎంఎస్‌కి ఎంపికైన విద్యార్థులు - ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వరలక్ష్మి, యశ్వంత్ గౌడ్, మధు, చరణ్ మరియు ఝాన్సీ రాణి అనే ఐదు మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. జిల్లాలో అత్యధిక మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో జిల్లాస్థాయిలో గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే 8వ తరగతి విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఉపకారవేతనాన్ని అందించుటకు ప్రతి సంవత్సరం ఈ పరీక్షను నిర్వహిస్తుంది. ఈ పరీక్షలో ఎంపికైనటువంటి విద్యార్థులకు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం వారికి 12 వేల రూపాయలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులను మరియు ఈ ఫలితాల సాధన కోసం కృషిచేసిన ఉపాధ్యాయులు వెంకటేష్, నర్సింహులు, మధుసూదన్ రెడ్డి మరియు లక్ష్మీ నరసింహా రెడ్డిల ను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సర్వసభ్య సమావేశాన్ని వాకౌట్ చేసిన వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నజ్మా మున్నిసబేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం మండల వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి వాకౌట్ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీలు అమలు చేయని ప్రభుత్వ పాలనలో ఏమి ఉందని ప్రజల అభివృద్ధి పై మాట్లాడడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారని వైస్ ఎంపీపీ విమర్శించడం జరిగింది. ప్రభుత్వ తీరు చూస్తుంటే గ్యారెంటీలు గెలుపు కోసమే అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుంది. గ్రామీణ అభివృద్ధి పూర్తిగా దౌర్భాగ్యంగా మారింది పంచాయతీ కార్యదర్శులు సొంత పైసలు పెట్టుకొని పని చేసే పరిస్థితి ఈ ప్రభుత్వంలో రావడం చాలా దురదృష్టకరం. కాబట్టి సర్వసభ్య సమావేశం ప్రజల అవసరాలు అభివృద్ధిపై మాట్లాడే సమావేశం కానీ ఈ సమావేశంలో ప్రజల అవసరాలు అభివృద్ధి గురించి మాట్లాడడానికి ప్రభుత్వం ఏ పనులు చేయలేదు కాబట్టి ప్రజల అవసరాలు తీర్చలేని సమావేశం శుద్ధ దండగని టిఆర్ఎస్ పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నామని వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి లతో కలిసి సమావేశం నుంచి బయటికి వెళ్లడం జరిగింది.

## రైతు సంక్షేమమే మోదీ లక్ష్యం : బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి



పేద రైతుల ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యమని బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎన్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మోడీ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవసారి అధికారం చేపట్టిన ప్రధాని మోదీ పీఎం కిసాన్ నిధి విడుదలకు సంబంధించిన మొదటి ఫైల్ పై సంతకం చేశారు 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చడంతో పాటు సుమారు 20 వేల కోట్లను పంపిణీ చేసి ప్రజల చేశారని వారు అన్నారు. రాబోయే రోజుల్లో బలహీన వర్గాలకు అనేక నిధులు కేటాయించి దేశాన్ని అభివృద్ధి లో తీసుకుపోవడమే ప్రధాని మోదీ లక్షమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రాజేశ్వర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి బిజెపి మండల అధ్యక్షులు కావలి లాలు నాయకులు పడకుల సత్యం నరేష్ వాసుదేవ్ భాస్కర్ రామకృష్ణ ఎల్లయ్య దేవేందర్ చెన్నయ్య పాల్గొన్నారు.

## కొండేరులో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని కొండేరు గ్రామంలో శుక్రవారం జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ సోమనాద్రి పాల్గొని మాట్లాడుతూ పిల్లలను బడికి పంపే బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు రోజు ఈ విద్యా సంవత్సరం పూర్తిస్థాయిలో తరగతులు నిర్వహించాలని కోరారు సమయానికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అందజేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమిర్ భాష. గ్రామస్తులు కే బీచుపల్లి. జాకీర్. సిరాజ్ మీర్జా. తిమ్మప్ప. లక్ష్మన్న ఖాజావలి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరం: - ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమైనది , ముఖ్యమైనదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే సందేశం అందించే పోస్టర్ ను ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలు బాగున్నప్పుడే మనం బాగుంటామని, మన ఆరోగ్యాం బాగుంటుందని ఆయన చెప్పారు. బక్రీద్ పండుగ సందర్భంగా పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలి అని సందేశం ఇవ్వడానికి ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన కల్పించే చిరు ప్రయత్నం చేస్తున్న అమీర్, తఖి, అయాస్, మాలిక్ షోహెబ్, ఓబర్, రూహిత్ లను ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అభినందించారు.

## పదోన్నతి పొందిన జిహెచ్ఎంలకు ఘన సన్మానం



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** స్కూల్‌అసిస్టెంట్ నుంచి జిహెచ్ఎంలుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను గురువారం రాత్రి టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిహెచ్ఎంగా పదోన్నతి పొందిన బి.నరేందర్, బి. శ్రీనివాసులు, టి. హనుమంతు, శాంతన్న,పి. శంకర్ గౌడ్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్‌రవి ప్రసాద్ గౌడ్, డికృష్ణయ్యలు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా పదోన్నతుల కోసం ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం స్పందించి పదోన్నతి, బదిలీలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హమీద్ ,కే జ్యోతి, అరుణ, బి. వెంకటేష్, పి. శ్రీనివాస్ గౌడ్, ఎన్ చంద్రయ్య, లక్ష్మణ్ నాయక్ , జి.మురళి, జి. కృష్ణయ్య, భగవంతు,ఎం.వెంకటేష్, ఎం. కృష్ణయ్య, శ్రీ రామ్, సూరయ్య, అయోధ్య రాముడు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య బోలి పాఠశాలలో అక్షరాభ్యాసం



**పాలమూరు మేజర్ న్యూస్ :** బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రామయ్య బౌలి పాఠశాలలో అక్షరాభ్యాసం నిర్వహించారు. సరస్వతి పూజ అనంతరం పాఠశాల విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఏఎమ్ఓ దూకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన తో పాటు, మధ్యాహ్న భోజనం, స్కూల్ డ్రెస్, ఉచిత పాఠ్యపుస్తకాలు ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకొనేందుకు ప్రజలంతా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. కార్యక్రమం లో సీఎంవో బాలు యాదవ్, ఎంఈఓ జయశ్రీ , ఎస్ డబ్ల్యూ ఓ పాండు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ ఉపాధ్యాయులు శిరీష, అర్చన పాల్గొన్నారు.

## ఎస్సై ని సస్పెండ్ చేసిన ఎస్పీ

నారాయణపేట ,రూరల్ మేజర్ న్యూస్: ఉట్కూర్ మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో భూ తగాదాల కారణంగా జరిగిన దాడిలో ఒకరు మృతి చెందారు. దీంతో శాంతి భద్రతలు పరిరక్షించడంలో విఫలమైన ఉట్కూర్ ఎస్సై బి శ్రీనివాసులు ను సస్పెండ్ చేసినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతలు కాపాడటంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

## ఎంపీ మల్లురవిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాజాపూర్, మేజర్ న్యూస్ : పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీగా గెలుపొందిన డాక్టర్ మల్లురవిని శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి నరహరి, శ్యాంసుందర్ రెడ్డి, బుగ్గయ్య తదితరులు ఉన్నారు. అత్యధిక మెజార్టీతో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులుగా మల్లురవి గెలుపొందడం పట్ల హైదరాబాదులోని తన నివాసంలో మల్లురవిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా చేసిన అనుభవం గల మల్లురవి పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రం కోసం గళం విప్పి కొట్లాడే వ్యక్తి అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అలాంటి నాయకుడు తిరిగి ఎంపీగా గెలుపొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. మల్లురవిని కలిసిన వారిలో రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన వనపర్తి నరహరి, శ్యాంసుందర్ రెడ్డి, బుగ్గయ్య, భీమగల్ల నర్సింలు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన క్యామ మల్లయ్య



వంగూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తూరు చంద్రమౌళి ఇటీవల బైక్ ప్రమాదానికి గురైన విషయం తెలుసు కొని అచ్చంపేట యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య శుక్రవారం బాధితుని స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం తన వంతుగా ఆర్థిక సాయం అందిస్తూ కుటుంబానికి తోడుగా వెన్నంటి ఉంటామని మనోధైర్యం కల్పించారు.

## నూతన ప్రధానోపాధ్యాయులు ఘన సన్మానం



మదనాపురం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొన్నూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన ప్రధానోపాధ్యాయులు గా నాగరాజు బాధ్యతలు చేపట్టారు.విద్యాకమిటి చైర్మన్ అర్చన, అంగన్వాడీ టీచర్స్ శారదా, విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు నాగరాజు ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్సీ గెలుపుకు స్వీట్లు పంపిణీ చేసిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డి.ఆర్.విజయ్ కుమార్

ధరూర్ మేజర్ న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటాలో మహబూబ్ నగర్ స్థానం నుంచి గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపు హర్షం వ్యక్తం చేస్తూ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ .విజయ్ కుమార్ ఎంపిటిసి లకు పంచాయతీ కార్యదర్శులకు వివిధ శాఖల అధికారులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి గెలుపుకు సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులం దరికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నట్లు వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తెలియజేయడం జరిగింది.

# ఎట్టకేలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు జిహెచ్ఎంలు





లింగాల, మేజర్ న్యూస్: ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతుల ప్రక్రియ చేపట్టడంతో ఎట్టకేలకు మండల కేంద్రమైన లింగాలతోపాటు అంబటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు జిహెచ్ఎం లు నియమితులవ్వగా వారు బాధ్యతలను స్వీకరించారు. లింగాల హై స్కూల్ కు బషీర్ అహ్మద్ (స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్) పదోన్నతి పై బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల అచ్చంపేట నుండి వచ్చి బాధ్యతలను చేపట్టారు. అదేవిధంగా అంబటిపల్లి హై స్కూల్ జిహెచ్ఎం గా జ్యోతి రాణి పదోన్నతి పై రంగారెడ్డి జిల్లా చంపాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వచ్చి బాధ్యతలను తీసుకున్నారు. శుక్రవారం ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,అమ్మ ఆదర్శ కమిటీల సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లింగాల హై స్కూల్ హెచ్ఎం బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అందరి సహాయ సహకారాలతో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని, విద్యార్థులు చిన్నతనం నుంచే చక్కని క్రమశిక్షణ అలవర్చుకునే విధంగా చూడడంతో పాటు నాణ్యమైన విద్యను అందించి చదువులో రాణించే విధంగా చేయూత అందిస్తానని అన్నారు. అంబటిపల్లి జిహెచ్ఎం జ్యోతిరాణి మాట్లాడుతూ ఉన్నత పాఠశాలతో పాటు, కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహెర్ పాషా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు యువత బానిసలు కావద్దు : ఎస్సై రాజశేఖర్



చారకొండ: మేజర్ న్యూస్ : యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎక్సైజ్ ఎస్ఐలు వివేక్, అరుణలతో కలిసి ఎస్ఐ రాజశేఖర్ గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ మత్తులో పడి యువత చెడిపోయే అవకాశాలు ఉన్నాయని అన్నారు. యువత గంజాయి, గుట్కా, డ్రగ్స్, సిగరేట్, తంబాకు వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే దానికి బానిసగా మారి ఆనారోగ్యాలతో పాటు కుటుంబం వీదిన పడుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులతో యువత పరిచయాలు చేసుకొంటే చెడు వ్యసనాలకు దారి తీస్తుందని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఎవరైన గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలను విక్రయిస్తే పోలీసులకు సమచారం అందించాలని అన్నారు. మండలంలో ఎవరైన ఆసాంఘిక కార్యకల పాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. మండలంలో గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలపై నిమా పెట్టినట్లు ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్లు వెంకట్ రెడ్డి, నాగయ్య, కానిస్టేబుల్ భాస్కరచారి, తిరుమల రావు ఎక్సైజ్ కానిస్టేబుల్లు తదితరులు పాల్గొన్నారు.

## పెరపళ్ళలో షి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు




నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు షి టీమ్ ఆధ్వర్యంలో నారాయణపేట మండలం పెరపల్ల గ్రామంలోని రైతు వేదిక లో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా షి టీమ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ... ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్యవివాహాలకు ప్రోత్సహించే తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. అమ్మాయిలకు బాల్య వివాహాలు చేయరాదని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు, ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు బాల్ రాజ్, సమీనా, సఖి సెంటర్ సభ్యులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## నాటుసార స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు : ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



చారకొండ: మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో నాటుసార స్థావరాలపై కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సైలు వివేక్, అరుణలు శుక్రవారం నాటుసార స్థావరాలపై దాడులు నిర్వహించారు. దాడుల్లో 40 కేజీల పటిక, 10 లీటర్ల నాటుసార స్వాదీనం చేసుకొని 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 31 వరకు తెలంగాణ రాష్ట్ర సార రహిత భాగంలో దాడులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో ఎవరైన బెల్లం, పటిక, నాటుసార తయారు చేసి అమ్మిన వారిపై చర్యలు తీసుకొంటామని ఆయన అన్నారు. మండలంలో నాటుసార అమ్మి పట్టుబడ్డ 5 మంది గీత కార్మికులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని అన్నారు. లైసెన్సులు కలిగివున్న గీత కార్మికులు నాటుసార కాస్తే వారి లైసెన్సులు రద్దు చేసి కేసులు నమోదు చేసి రూ. లక్ష వరకు జరిమాన విదిస్తామని సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలానగర్ మండలంలో 2.1కిలోల గంజాయి పట్టివేత

- గంజాయి విలువ లక్ష రూపాయలు..!
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము ఎక్సైజ్ శాఖ సీఐ విప్లవ రెడ్డి వెల్లడి
- ఓ మహిళను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ శాఖ పోలీసులు
- పారిశ్రామిక వాడలో గుట్టుచప్పుడు కాకుండా భారీగా గంజాయి వ్యాపారం
- నాశనం అవుతున్న యువత, కార్మికుల జీవితాలు - పూర్తిగా నిఘా పెట్టని సంబంధిత శాఖ అధికారు...!



**బాలానగర్ మేజర్‌న్యూస్:** గంజాయి మత్తుకు యువత చిద్రం వుతుంది. గంజాయి మహమ్మారి బాలనగర్ మండలానికి సైతం విస్తరిస్తోంది ! విస్తు గొలిపే విషయాలు ఏంటంటే గంజాయి మత్తులో యువత జీవితాలు చిద్రం వుతున్నాయని ఆందోళన కలిగిస్తుంది. ఇంత పెద్ద ఎత్తున గంజాయి వ్యాపారం మండలంలో గంజాయి మాఫియా కొనసాగిస్తున్న అధికార యంత్రాంగం మాత్రం మత్తు విడడం లేదనే విమర్శలు వస్తున్నాయి గంజాయి వ్యాపారస్తులు పారిశ్రామిక వాడలను పరిశ్రమలలో పనిచేసే కార్మికులను టార్గెట్ చేసుకొని తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. చిన్న వయసులోనే తమ బంగారు భవిష్యత్తులను సర్వ నాశనం చేసుకుంటుండడం ఆందోళన కలిగిస్తుందనీ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు శుక్రవారం ఈ మెరకు బాలానగర్ మండలంలోని ఉడిత్యాల మాచారం గ్రామ శివారులో గల ఇండస్ట్రియల్ ఏరియాలోని ఓటీ కొట్టులో రహస్యంగా గంజాయిని విక్రయిస్తున్న ! ఓ మహిళను ఎక్సైజ్ శాఖ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు ఈ సందర్భంగా జడ్చర్ల ఎక్సైజ్ శాఖ సీఐ విప్లవ రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు బాలానగర్ మండల పరిధిలోని గుండెడ్ గ్రామపంచాయతీకీ చెందిన సభావాత్ లక్ష్మి ఇంట్లో గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో మా సిబ్బందితో తనిఖీలు చేయగా 2కిలోల 100 గ్రాముల గంజాయి లభ్యమైందని దీని విలువ సుమారుగా లక్ష రూపాయలు ఉంటుందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ కేసులో ఎంతటి వారైనా వదిలేది లేదని ఆయన తెలిపారు. గంజాయి వ్యాపారం బాలానగర్ మండలంలో కొనసాగుతుండడంతో స్థానికంగా కలకలం రేపింది. గుట్టు చప్పుడు కాకుండా ఎన్నాళ్ళ నుంచి ఈ దందా నడుస్తుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. చేతులు కాలాక అధికారులు ఆకులు పట్టుకుంటే ఏం ఫలితం ఉందని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు యువత తమ చిన్నతనంలోనే గంజాయి మత్తుకు బానిస అయితే ఎంతో ప్రమాదకరమని, ఇంత పెద్ద విషయాన్ని ప్రభుత్వం, అధికార యంత్రాంగం సీరియస్‌గా తీసుకొని ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు సూచిస్తున్నారు ఈ వ్యాపారం వెనుక ఎంతటి వారున్నా వదలకూడదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అక్షరాభ్యాస కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**మూసాపేట్ మేజర్‌న్యూస్:** మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే. జి. మధుసూదన్ రెడ్డి (%+వీ=%), ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటి అక్షర భాష కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలు పెంచి, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తామని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు ఎన్నో పోటీ పరీక్షలను ఎదుర్కొని గొప్ప చదువులు చదివిన టీచర్లు ఉంటారు వారు విద్యార్థులకు మెరుగైన విద్య బోధిస్తున్నారు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పాఠశాలను పుట్టిన ఊరుకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ప్రభుత్వ పాఠశాల లక్ష్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఎమ్మెల్యే జియంఆర్ ఆకాంక్షించారు, విద్యార్థులకు, ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టిశేఖర్, మండల ఏంఈఓ రాజేశ్వరెడ్డి, ఎంపీడిఓ ఎంపీఓ సరోజ, మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య,మాజీ జడ్పటిసి బాల్ నరసింహులు, ఎంపిటిసి సంతోష, అడ్డాకుల ఎంపీపీ నాగార్జున రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి కొమిరెడ్డిపల్లి నిరంజన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, సమరసింహారెడ్డి.

## విధి నిర్వహణలో సమయపాలన పాటించాలి

### - సీఈవో గోపాల్ నాయక్



**తెలకపల్లి మేజర్ న్యూస్:** తెలకపల్లి విధి నిర్వహణలో ఉద్యోగులు, సిబ్బంది సమయపాలన పాటించి తమ పనులను సక్రమంగా నిర్వహించాలని నాగర్ కర్నూలు జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి గోపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది హాజరును పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని చిన్నముద్దునూర్, కార్వాంగ, తాళ్లపల్లి తదితర గ్రామాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల నిధులను వినియోగించుకొన్న వాటి వివరాలను, ఇంకా చేపట్టవలసిన పనుల వివరాలను సంబంధిత ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, పంచాయతీరాజ్ ఏఈ మల్లారెడ్డి గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పరమేశ్వర్ రెడ్డి, తిరుపతయ్య, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903

## ధరణి దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ధరణి దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి ఫిర్యాదుల పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 4298 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తహశీల్దార్లు తమ లాగిన్‌లో ఉన్న వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. పరిశీలన పూర్తి అయిన వెంటనే ఆన్లైన్‌లో అప్లోడ్ చేసి ఫిజికల్ ఫారంలు ఆర్డీఓ కు పంపించాలని సూచించారు. రోజుకు మండలం నుండి కనీసం 10 దరఖాస్తులు పరిష్కారం చేసి ఆర్డీఓ లాగిన్‌కు పంపించాలన్నారు. ముఖ్యమంత్రి గ్రీవెన్స్‌లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్డీవో లాగిన్ నుండి రోజుకు 100 దరఖాస్తులు పరిష్కరించి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డీవో పద్మావతి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకున్న మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం బీచుపల్లి ఆంజనేయ స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు ఎంపీగా గెలిచిన తర్వాత మొదటిసారిగా బీచుపల్లి కి రావడంతో అభిమానులు భారీ కాన్వాయ్ తీశారు ఇంటి దైవం ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతోనే తాను ఎంపీగా గెలిచాను అన్నారు తమ ఇంటి దైవం ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అరుణమ్మకు ఆలయ అధికారులు, అర్చకులు సాదరస్వాగతం పలికిన ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసారు. అనంతరం.. స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సన్మానించి స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి అండ

### - రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే ఆల



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** చిన్నచింతకుంట మండలం పర్దిపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మోహన్ రెడ్డి చెరువులో మోటర్ దించుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించారు. అతనికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన రూ 2 లక్షల రూపాయల చెక్కు ను కార్యకర్త మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోట బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు గౌడ్ ఎంకులు సాయిలు కృష్ణయ్య శెట్టికార్యకర్తలు పాల్గొన్నారు.